క్లుప్తంగా

నేవీ రాడార్ స్టేషన్‌తో నష్టం

జమ్మికుంట: వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న నేవీ రాడార్ స్టేషన్‌తో పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని జనతాదల్ సెక్యూలర్ (జేడీఎస్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్లూరి అన్నారు. మంగళవారం పట్టణంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవులను రక్షించాల్సింది పోయి పరోక్షంగా అడవుల నరికివేతకు కారకులౌతున్నారని ఆరోపించారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

తిమ్మాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ధాన్యం తడుస్తున్నా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్లపై వడ్లు ఆరబోస్తున్నారని, పది రోజుల నుంచి కోతలు ప్రారంభమైనా కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వడ్లు ఎండే క్రమంలోనే వర్షం పడుతుండడంతో గింజలు నల్లగా మారుతున్నాయని ఇదే అదునుగా భావిస్తున్న దళారులకు తక్కువ రేటుకు విక్రయిస్తున్నారని రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోలు చేయాలని కోరారు.

ప్రభుత్వ భూములను రక్షించాలి

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ప్రజా సంఘాల నాయకులు మంగళవారం తహసీల్దార్ కె. కనుకయ్యకు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని 80 ఎకరాల ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల నుంచి రక్షించాలని, తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న రికార్డుల ప్రకారం హద్దులు నిర్ణయించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, కొలిపాక సమ్మయ్య, తునికి సమ్మయ్య, పసుల స్వామి, ములుగు రమేశ్ పాల్గొన్నారు.

డీటీఎఫ్ నాయకుల వినతి

హుజూరాబాద్‌రూరల్: టీచర్ల పెండింగ్ బిల్లులు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీటీఎఫ్ నాయకులు మంగళవారం ఏటీవో శంకర్, ఎస్‌టీవో రామకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు ఏటీవో, ఎస్‌టీవో సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామన్నారని తెలిపారు. నాయకులు పల్కల ఈశ్వర్‌రెడ్డి, వేల్పుల రత్నం,ఎస్ చక్రధర్, బండ శ్రీనివాస్, అల్లి శ్రీనివాస్‌లున్నారు.

కేశవపట్నం పీహెచ్‌సీలో మహిళా క్యాంపు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళా క్యాంపు నిర్వహించారు. థైరాయిడ్, క్యాన్సర్, షుగర్, బీపీతో బాధపడుతున్న 53 మందికి మహిళా డాక్టర్లు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 19 మంది మహిళల రక్తనమూనాలు సేకరించి జిల్లా కేంద్రానికి పరీక్షల కోసం పంపించామని వైద్యాధికారి శ్రావణ్ తెలిపారు.

దరఖాస్తుల పరిశీలన

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో మంగళవారం ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై పంచాయతీ కార్యదర్శి నర్సయ్య క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ప్లాట్లు కొనుగోలు చేసిన కొందరు ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకోగా పరిశీలించామని కార్యదర్శి తెలిపారు.

న్యాయం చేయాలి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కందుగుల గ్రామానికి చెందిన ఓ రైతు న్యాయం చేయాలంటూ మంగళవారం పోలీసులను ఆశ్రయించాడు. కందుగులకు చెందిన మహమ్మద్ కరీమ్ తనకున్న 11 గుంటల భూమిలో వరి సాగుచేశాడు. పంట చేతికందే తరుణంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారీ చేయటంతో వరిపంట దెబ్బతిందని, రూ.20 వేల వరకు నష్టం వచ్చిందని, న్యాయం చేయాలని పోలీసులను కోరాడు.

పలువురిపై కేసు నమోదు

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన నలుగురిపై మంగళవారం కేసు నమోదు చేశామని ఏఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు. మా పొలంలో మద్యం ఎందుకు తాగుతున్నారని ఖాసీంపేటకు చెందిన కట్నపెల్లి చొక్కారెడ్డి, శశివర్ధన్‌రెడ్డి, సాయిని తిరుపతి, బద్దం విజయ్‌రెడ్డితో పాటు మరికొందరు గొడవ పడి దాడి చేశారని సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం వడ్లూరు గ్రామానికి చెందిన మదం రాజు ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు. పొలంలో మద్యం తాగుతున్నారని తెలియగా సాయిని తిరుపతితో కలిసి వెళ్లగా అక్కడ వడ్లూరుకు చెందిన చాలా మంది మద్యం తాగుతున్నారని, వెళ్లపోవాలని కోరగా మాపై దాడి చేయడంతో పాటు అక్కడి వచ్చిన మహిపాల్‌రెడ్డి కారు అద్దాలను ధ్వంసం చేశారని ఖాసీంపేటకు చెందిన కట్నపెల్లి చొక్కారెడ్డి ఫిర్యాదుతో మదం రాజు, కుంభం ప్రభాకర్, మహ్మద్ అల్తాఫ్, గడ్డం మహేష్, మొగిలి శ్రీకాంత్‌పై కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

మల్టీపర్పస్ వర్కర్‌కు నివాళి

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మల్టీపర్పస్ వర్కర్ మామిడి రాజయ్య (40) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. అనారోగ్యంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగానే మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. రాజయ్యకు భార్య, ముగ్గురు కూతుళ్లు, ఇటీవల ఓ కూతురుకు నిశ్చితార్థమైంది. రాజయ్య మృతదేహానికి ఎంపీడీఓ ఖాజామొయినొద్దీన్ మంగళవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జీపీ నుంచి రూ.పదివేలు దహన సంస్కారాలకు అందించారు. ఎంపీడీఓ వెంట ఎంపీఓ రాజశేఖర్‌రెడ్డి, గ్రామప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సువిశాల, కార్యదర్శి స్వర్ణలత, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం తదితరులు ఉన్నారు.

‘ఉపాధి’ పనుల్లో అవకతవకలు..

సామాజిక తనిఖీల్లో బట్టబయలు



ప్రజావేదికలో నివేదికలు పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

సైదాపూర్: ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు సామాజిక తనిఖీల్లో బట్టబయలైంది. వారం రోజుల నుంచి మండలంలోని 26 గ్రామ పంచాయతీల పరిధిలో 01.04.2023 నుంచి 31.03.2024 వరకు నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజావేదికలో గ్రామాల వారీగా నివేదిక చదివి వినిపించారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగినట్లు, భారీగా నిధులు దుర్వినియోగం జరిగినట్లు, ఆయా గ్రామాల తనిఖీ బృందాలు తయారు చేసిన నివేదికలను పూర్తిగా వెల్లడించకుండా మమ అనిపించారని పలువురు విస్మయం వ్యక్తం చేశారు. పనుల నిర్వహణలో సిబ్బంది కేవలం రూ.61,338 మాత్రమే దుర్వినియోగానికి పాల్పడినట్లు, ఆ డబ్బులను రికవరీకి ఆదేశించినట్లు అధికారులు వెల్లడించారు. సామాజిక ప్రజావేదికలో డీఆర్‌డీవో పీడీ శ్రీధర్, ఏపీడీ కృష్ణ, విజిలెన్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో యాదగిరి, తహసీల్దార్ మంజుల, ఎంపీవో బసీరొద్దీన్, పంచాయతీల ప్రత్యేకాధికారులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

వాగేశ్వరీ కళాశాల అధ్యాపకులతో కడారి అనంతరెడ్డి



రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న కడారి అనంతరెడ్డి

తిమ్మాపూర్: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయ, అధ్యాపకుల అభివృద్ధే లక్ష్యంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తానని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అన్నారు. తిమ్మాపూర్‌లోని వాగేశ్వరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల అధ్యాపకులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీగా ఆశీర్వదిస్తే విద్యారంగ సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇస్తానన్నారు. 1986 నుంచి కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో మానేరు విద్యాసంస్థలను నెలకొల్పి వేలాది మంది విద్యార్థులను సమాజానికి అందించానని, సేవా రంగంతో పాటు స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ సమాజంలో పాలుపంచుకుంటున్నానని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైతే నాణ్యమైన, విలువలతో కూడిన విద్య కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కేజీ నుంచి పీజీ విద్యాసంస్థల్లోని సమస్యలపై అవగాహన ఉందని ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. నవంబర్ 6వ తేదీలోపు అధ్యాపకులు తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరుతూ రిజిస్ట్రేషన్ పత్రాలను అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, విజన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు తుమ్మల రమేశ్‌రెడ్డి, నవక్రాంత్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకనై పోరాడుతా



వాకర్స్‌తో మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

హుజూరాబాద్‌రూరల్: పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో మార్నింగ్ వాకర్స్‌తో కలిసి మాట్లాడారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. నిరుద్యోగులకు బాసటగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకనై పోరాడుతానని వెల్లడించారు. 34 ఏళ్లలో ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ కల్పించామని, చాలా మందికి ఉచిత విద్యతో పాటు వసతి కల్పించామన్నారు. వారంతా ఉన్నత ఉద్యోగాలతో పాటు విదేశాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు.

దహన సంస్కారాల అడ్డగింత



పట్టాదారులతో మాట్లాడుతున్న పోలీసులు

జమ్మికుంట: దహన సంస్కారాలకు శ్మశనవాటికకు వెళ్తుండగా పట్టాదారులు అడ్డుకున్న సంఘటన జమ్మికుంట మున్సిపల్ పరిధి రామన్నపల్లిలో చోటుచేసుకుంది. గ్రామస్తుల తెలిపిన వివరాలు.. మున్సిపల్ పరిధి మూడో వార్డు రామన్నపల్లికి చెందిన సంపంగి సమ్మయ్య అనారోగ్య కారణాలతో మృతిచెందాడు. దహన సంస్కారాలకు శ్మశానవాటికకు వెళ్లేందుకు పట్టాభూముల నుంచి వెళ్తుండగా కొందరు పట్టాదారులు మా భూముల మీదుగా వెళ్లొద్దని అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ తహసీల్దార్ రమేశ్, టౌన్ సీఐ వరంగంటి రవికి సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అడ్డుకుంటున్నవారితో మాట్లాడారు. బుధవారం స్థలం మోక విచారణ జరిపి హద్దులు నిర్ణయిస్తామని సర్దిచెప్పగా సమస్య సద్దుమణిగింది. ఇప్పటికైనా శ్మశన వాటికకు దారి చూపించాలని కౌన్సిలర్ రవీందర్ తహశీల్దార్‌కు వినతి చేశారు.



మానకొండూర్: విద్యార్థులకు చేతుల శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న యూనిసెఫ్ ప్రతినిధులు



మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి



డెటాల్ అందిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్

హ్యాండ్ వాష్‌పై అవగాహన

హుజూరాబాద్‌రూరల్: విద్యతో పేదరికాన్ని నిర్మూలించవచ్చని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సదుపాయాలు అందుతున్నాయని, ప్రతి విద్యార్థి వ్యక్తిగత, పరిసరాల శుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆర్డీవో రమేష్ యూనిసెఫ్ రాష్ట్ర ప్రతినిధులు కాశీనాథ్, పణీంద్ర, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత, హెచ్ఎం అనురాధ, యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, ఎంపీనో సతీష్ ఎస్పీఎం రమేశ్, వేణు, ఏపీఎం తిరుపతి, పీఎస్ నాగరాజు, సీఎస్‌లు కల్యాణి, రవీందర్, ప్రవీణ్ ఉన్నారు.

మానకొండూర్: ప్రపంచ చేతుల శుభ్రత దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిసెఫ్ రాష్ట్ర ప్రతినిధులు చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. హెచ్ఎం శ్రీనివాస్, కార్యదర్శి రేవంత్‌రెడ్డి, ఎంపీవో కిరణ్‌కుమార్, వేణు, రవి, కళ్యాణి పాల్గొన్నారు.

గన్నేరువరం: ప్రతి ఒక్కరూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. గన్నేరువరంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, జీపీ సిబ్బందికి డెటాల్ అందజేశారు. చేతుల అపరిశుభ్రతతోనే అనేక వ్యాధులకు గురవుతున్నాయని, పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కారోబార్ మాధవరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వేరోస్ ఆవిర్భావ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మనోజ్‌కుమార్

రామడుగు: 27న సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో స్వేరోస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నారు. ఈసందర్భంగా స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ వాల్‌పోస్టర్‌ను మండలంలోని షానగర్ గ్రామంలో మంగళవారం స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు పర్లపల్లి మనోజ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ గ్రామ అధ్యక్షులు పర్లపల్లి కిరణ్, మాజీ ఉపసర్పంచ్ తోట రవి, నాయకులు గునుకొండ వెంకటనర్సయ్య, సైండ్ల కరుణాకర్, చిరుత ఎల్లయ్య, పెంటి శంకర్, వెంకటేష్, గోపిచంద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల బదిలీలు

జమ్మికుంట: జమ్మికుంట సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ అధికారులు బదిలీ అయ్యారు. మండలంలోని తనుగుల సెక్షన్ ఏఈ చిగురు రవీందర్ హెచ్‌టీ మీటర్స్ కరీంనగర్‌కు, లైన్ ఇన్‌స్పెక్టర్ సాంబయ్య జమ్మికుంట టౌన్‌కు, పుల్లూరి లైన్‌మెన్ సంపత్‌కుమార్ తాడికల్ సబ్‌స్టేషన్‌కు, వావిలాల లైన్‌మెన్ వడిజే శ్రీనివాస్ వీణవంక మండలం ఎలబాక సబ్‌స్టేషన్‌కు, అసిస్టెంట్ లైన్‌మెన్ కోడెం రాజబాబు జమ్మికుంటటౌన్‌కు, విలాసాగర్ జేఎల్ఎం పింగిలి రవీందర్ ఇల్లందకుంట మండలం రాసపల్లికి బదిలీ అయ్యారని విద్యుత్ అధికారులు తెలిపారు.

వీణవంక: మండలంలోని చల్లూరు, వీణవంక 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 13 మంది ఉద్యోగులు బదిలీ కాగా మంగళవారం వారిని ఘనంగా సన్మానించారు. వీణవంక ఏఈ త్రిమూర్తి కరీంనగర్ టౌన్ 9కి, చల్లూరు ఏఈ సత్యనారాయణరెడ్డి కరీంనగర్ టౌన్7కి బదిలీ అయ్యారు. అదేవిధంగా సబ్‌ఇంజినీర్, లైన్‌మెన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్లు బదిలీ కాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్‌హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొండాల్‌రెడ్డి, పైడి కుమార్, జగన్‌రెడ్డి, విద్యుత్ ఉద్యోగులు రహీం, పాషా, వేణు, శ్రీనివాస్, కరుణాకర్, ఉన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో విధులు నిర్వర్తించి సైదాపూర్ మండలానికి బదిలీపై వెళ్తున్న ట్రాన్స్‌కో ఉద్యోగి ఆదిబాబును మంగళవారం రాత్రి కేశవపట్నం గ్రామస్తులు సన్మానించారు. ఈకార్యక్రమంలో సముద్రాల సంపత్, శ్రీనివాస్, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు

మానకొండూర్: కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది. పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, కేతిరి జీవన్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాజేందర్, రవి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. కొక్కిరాల కిరణ్‌రావు, అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతి రూ.5వేలు, రెండో బహుమతి రూ.2500 జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కిరణ్‌రావు, సిలివేరు రంజిత్, గొట్టె శ్యాం, చాపల సతీశ్, రాజు తదితరులు ఉన్నారు.

సన్మానం

చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బాలవికాస వాటర్‌ప్లాంట్ అధ్యక్షుడు బింగి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు పిల్లి రమేశ్ సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హుస్నాబాద్‌లో ఆయన్ను కలిసి ఘనంగా సత్కరించారు.

‘హామీల అమలులో విఫలం’

సైదాపూర్: వానాకాలం సాగు పూర్తి కావస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ఊసెత్తడంలేదని బీఎస్పీ మండల అధ్యక్షుడు పాడిశెట్టి అశోక్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రజాపాలన అంటూ ప్రజావ్యతిరేఖ పాలన కొనసాగిస్తున్నారని, వరికి బోనస్, రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు.

నియామకం



రాంచంద్రం

రామడుగు: మండలంలోని కోరటపల్లి రైతు సంఘం అధ్యక్షుడిగా మేకల రాంచంద్రంను సంఘం సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బుర్ర శ్రీనివాస్, నెల్లి గంగారాజు, ప్రధాన కార్యదర్శిగా మన్నె దర్శన్, కోశాధికారిగా దాసరి రమేశ్ ఎన్నికయ్యారు.

నాగుపాము హల్‌చల్



వీణవంక: మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో నాగుపాము హల్‌చల్ చేసింది. సుమారు గంటపాటు గ్రామస్తులకు ముచ్చెమటలు పట్టించింది. పంచాయతీ కార్యాలయం వెనక నుంచి నాగుపాము బుసలు కొడుతున్న శబ్దం వినిపించగా చుట్టుపక్కల వారు గమనించి పామును తరిమికొట్టేందుకు ప్రయత్నించారు. కానీ పాము బుసలు కొడుతూ తిరగబడటంతో అదే గ్రామానికి చెందిన పోతుల అశోక్‌కు సమాచారం అందించారు. వెంటనే అశోక్ పామును పట్టుకొని ముద్దాడటంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. కాటు వేస్తుందని గ్రామస్తులు ఎంత మొత్తుకొన్న వినలేదు. ఇరవై ఏళ్లుగా పాములు పడుతున్నా, పాము ఏం చేయదు అంటూ ముద్దాడి ఊరి చివరలో వదిలేయడంతో గ్రామస్తులు అభినందించారు.



శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు-కేశవపట్నం గ్రామాల మధ్య పంటపొలాల వద్దకు వెళ్లే రోడ్డు వర్షం పడితే బురదమయంగా మారుతోంది. ప్రభుత్వం మట్టిరోడ్డును బీటీరోడ్డుగా మార్చాలని అందుకు అవసరమైన నిధులు మంజూరయ్యేలా స్థానిక నాయకులు కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మల్లేశం, పంచాయతీరాజ్ ఏఈ, సెల్ నంబర్: 83097 44022

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

అబ్దుల్ కలాం ఆదర్శం

తిమ్మాపూర్: సామాన్య కుటుంబంలో పుట్టి.. శాస్త్రవేత్తగా ఎదిగి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని చేపట్టిన ఏపీజే అబ్దుల్ కలాం మన అందరికీ ఆదర్శప్రాయుడని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం కలాం జయంతి సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. ఆయన శాస్త్రవేత్తే కాకుండా గొప్ప శాంతిపరుడు, మానవతావాది, రాజ్యాంగ విలువలకు కట్టుబడి పనిచేసిన గొప్పవ్యక్తి, అయన ప్రసంగాలు స్ఫూర్తి కలిగిస్తాయని పేర్కొన్నారు. డాక్టర్లకు వైద్యం చేసే హృదయంతో పాటు మానవతా హృదయం ఉండాలని వైద్యుల నుద్దేశిస్తూ కలాం మాట్లాడారని గుర్తు చేశారు. తన ప్రసంగాలతో యువతను జాగృతపర్చేవారని, తమకు ఇష్టం ఉన్న రంగాల్లో ఆవిష్కరణలకు పూనుకోవాలని ఆశించేవారని, రాజకీయంగా అంతర్జాతీయ సంబంధాల్లో ధృఢమైన నిర్ణయాలు తీసుకుని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని కోరుకున్నారని, శాస్త్రసాంకేతిక రంగాల్లో ఆయన పాత్ర గొప్పదని కొనియాడారు.

కలాం స్ఫూర్తితోనే భౌతికశాస్త్రం బోధన



శంకరపట్నం: అబ్దుల్ కలాం స్ఫూర్తితోనే భౌతికశాస్త్రం బోధిస్తున్నాను. దేశాన్ని అగ్రరా జ్యాల సరసన నిలిపి మిస్సైల్‌మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరొందారు. ఆయన ప్రేరణతోనే విద్యార్థుల్లో సైన్స్ ప్రయోగాలపై ఆశక్తి పెంచుతున్నాను. ఎస్జీటీగా 1996లో టీచర్ వృత్తిలోకి అడుగుపెట్టి 2002లో భౌతికశాస్త్రం టీచర్‌గా ప్రమోషన్ పొందాను. జిల్లా, రాష్ట్రస్థాయి సైన్స్ మేళాల్లో విద్యారులు పాల్గొనేలా చేస్తున్నాను. శ్రీహరికోట సందర్శన మరువరాని సంఘటన, ఆగస్టు 20న చంద్రయాన్ క్విజ్ సర్టిఫికెట్ పొందడం సంతోషాన్ని ఇచ్చింది. విద్యార్థుల్లో ప్రయోగాల పట్ల మక్కువ పెంచుతూ, కొత్త ఆవిష్కరణలు కనిపెట్టేలా కృషి చేస్తున్నాను.

– గోణుగోపాలాచారి, సైన్స్‌టీచర్, జెడ్పీహెచ్ఎస్ ఏరడపల్లి

పశువైద్య శిబిరాలు వినియోగించుకోవాలి



హుజూరాబాద్‌రూరల్: పశువులకు టీకా వేస్తున్న వైద్యాధికారి రవీందర్‌రెడ్డి

రామడుగు: జిల్లా వ్యాప్తంగా పశువైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి వేణుగోపాల్‌రావు అన్నారు. రామడుగులో పశువైద్య శిబిరాన్ని మంగళవారం సందర్శించారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని, పశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మండల పశువైద్యాధికారి అనిల్‌కుమార్‌రెడ్డి, వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ గిరిధర్, ప్రణయ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామంలోని పశువైద్య కార్యాలయం ఆవరణలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించినట్లు గ్రామ పశువైద్యాధికారి డాక్టర్ పి. రవీందర్‌రెడ్డి తెలిపారు. సిబ్బంది శంకర్, ప్రేమ్ కుమార్, రవీందర్, గోపాల మిత్రలు ఉన్నారు.

మానకొండూర్: మండలంలోని నిజాయితీగూడెం, లలితాపూర్ గ్రామాల్లో పశువైద్యాధికారులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.

గన్నేరువరం: పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఏ. వినోద్‌కుమార్ అన్నారు. జంగపల్లిలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రైతులను ఆర్థికంగా నష్టపరిచే వ్యాధుల్లో గాలికుంటు ఒకటని, రైతులు జాగ్రత్తలు పాటిస్తూ వైద్యాధికారులను సంప్రదించాలని కోరారు. మండల ఇన్‌చార్జి పశువైద్యధికారి నరేందర్‌రెడ్డి, చిగురుమామిడి మండల వైద్యాధికారి సాంబరావు, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ వియభాస్కర్, పశువైద్య, సిబ్బంది, గోపాలమిత్రల పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామంలో ఎశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశామని పశువైద్యాధికారి మాధవరావు తెలిపారు. అమీర్‌ఖాన్, అజహర్, మొండయ్య, భాస్కర్‌రెడ్డి, సంతోష్, ప్రవీణ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దేశిని సదానందం కుటుంబానికి ఆదర్శ పురుషుల పొదుపు సంఘం నుంచి రూ.76,461 సంఘం కార్యాలయం ఎదుట సదానందం భార్య విజయకు సైదాపూర్ సమితి అధ్యక్షుడు పైడిపెల్లి రవీందర్, బొమ్మనపల్లి సంఘం అధ్యక్షుడు మడమడకల రాజిరెడ్డి మంగళవారం అందించారు. ఇటీవల అనారోగ్యంతో సదానందం మృతి విషయం తెలిసిందే. సంఘం ఉపాధ్యక్షుడుస్వామి, పాలకవర్గం సభ్యులు లక్ష్మణ్, రవీందర్, వెంకటేశ్, ఓదెలు, శ్రీనివాస్, వేణు, బాలయ్య, వెంకటయ్య, సంపత్, రమేశ్, గురువయ్య, గణకుడు వీరన్న పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

జమ్మికుంట: తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక బంద్‌కు మద్దతుగా పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల యాజమాన్యం మంగళవారం నిరసన తెలిపింది. పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వ పట్టించుకోవడం లేదని, దీంతో ప్రైవేటు కళాశాలలు కొనసాగే పరిస్థితిలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ విజయ రవీందర్, డైరెక్టర్లు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వృత్తి విద్యా శిక్షణ ముగింపు

సైదాపూర్: మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాల విద్యార్థినుల పదిరోజుల వృత్తి విద్యా శిక్షణ మంగళవారంతో ముగిసింది. హుజూరాబాద్ పట్టణంలోని మందిరం షాపింగ్ మాల్‌లో శిక్షకుడు కుమారస్వామి ఆధ్వర్యంలో 8 మంది విద్యార్థినులు శిక్షణను పూర్తి చేశారు. షాపింగ్‌మాల్ యజమానిని విద్యార్థినులు శాలువాతో సన్మానించారు.

చెరువులో చేపపిల్లల విడుదల

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామంలోని మైలారంకుంట చెరువులో గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు, మత్స్యకారులు చేప పిల్లల పెంపకం చేపట్టారు. మంగళవారం 50 వేలు విలువ చేసే చేప పిల్లలను చెరువులో వదిలినట్లు తెలిపారు. ముదిరాజ్‌లు గూడెల్లి మల్లేశం, చొక్కల్ల కొండయ్య, బల్ల బలరాజ్, చొక్కల్ల నర్సయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా : 9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రమేష్, ACO - 7997958214
టోల్ ఫ్రీ నం. : 1800 425 9899